జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

శుక్రవారం | 3 | జనవరి | 2025 ◆ పేజీలు : 6



## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నిర్మల్ అదనపు ఎస్పీ రాజేష్ మీనా

**నిర్మల్ అర్బన్, జనవరి 02 ( ప్రజాజ్యోతి )**



నిర్మల్ కు నూతనంగా సబ్ డివిజన్ అదనపు ఎస్పీగా నియమితులైన రాజేష్ మీనా జిల్లా కాలెక్టర్ అభిలాష అభినవ్ ను గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇరువురు జిల్లా స్థితిగతులపై చర్చించారు. జిల్లాకు బదిలీపై వచ్చిన సబ్ డివిజన్ అదనపు ఎస్పీకి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.



- బాల కార్మిక వ్యవస్థ ను రూపు మాపుదాం.
- కమీషనరేట్ పరిధి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సీపీ గారు సమీక్షా సమావేశం
- ప్రతి ఒక్క అధికారి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేయాలి

## ఆపరేషన్ స్మైల్ - XI ను.. విజయవంతం చేద్దాం

**నస్పూర్, జనవరి 2 (ప్రజాజ్యోతి ):**

ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ జనవరి ఒకటో తారీకు నుండి 31వ తారీకు వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ –XI ను ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్., ఐజి వివిధ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులను కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ కమీషనర్ అధ్యక్షతన గురువారం వివిధ ప్రభుత్వ శాఖలతో నిర్వహించిన సమన్వయ సమావేశం

మిగతా 2 లో...



## నాగోబా జాతర ను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### కెస్లాపూర్ నాగోబా జాతర ఏ ర్పాట్ల పై సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 2, (ప్రజా జ్యోతి )**

గిరిజనుల ఆరాధ్య దైవం కెస్లా పూర్ నాగోబా జాతర ఘణం గా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. కేస్లాపూర్ నాగోబా దేవాలయం దర్బార్ సమావేశం లో నాగోబా జాతర కు సంబంధించిన కో –ఆర్డినేషన్ మీటింగ్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, అదనపు ఎస్పీ కాజల్, టెంపుల్ కమిటి సభ్యులతో కలిసి సంబంధిత అధికారులతో స మీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఈనెల 28 న మహా పూజ నాగోబా జాతర మొదలవుతుందని, దీనికి సంబంధించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి ఇతర రాష్ట్రాల, మహారాష్ట్ర నుండి సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, వారి కోసం ఉండ డానికి అన్ని వసతులు ఏర్పా టు చేసి దర్శనం మంచిగా జరి గేటట్లు అన్ని మౌళిక

మిగతా 2 లో...

## ఆదిలాబాద్ కు చేరుకున్న ఏకసభ్య కమిషన్ చైర్మన్

### ఘనంగా స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 2, (ప్రజా జ్యోతి )**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ ర్పాటు చేసిన ఏకసభ్య కమిష న్ ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ షమీం అక్తర్ గురువారం రాత్రి ఆదిలాబాద్ కు చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర హైకో ర్టు మాజీ న్యాయమూర్తి డా,, షమీమ్ అక్తర్ గురువారం రా త్రి జిల్లా కు చేరుకున్న సంద ర్భంగా జిల్లా పాలనాధికారి రా జర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆ లం, అదనపు కలెక్టర్ శ్యా మ లాదేవి స్థానిక పెన్ గంగా గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకం గా కలసి పూల మొక్క అందిం చి స్వాగతం పలికారు. షమీ మ్ నేడు జిల్లా కలెక్టర్ సమావే శం మందిరంలో జరిగే ఎస్సీ వ ర్గీకరణ పై బహిరంగ విచారణ కు హాజరవుతారు.

## నాలుగు కిలోల గంజాయి స్వాధీనం

### ఇచ్చోడ ఎస్సై తిరుపతి

**ఇచ్చోడ రూరల్ జనవరి 2, (ప్రజా జ్యోతి )**



ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం లోని ఓమారుమూల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గం జాయినీ అక్రమంగా తరలిస్తున్నాడని అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించ గా నాలుగు కిలోల గంజాయి లభ్యమైనట్లు ఇచ్చోడ ఎస్సై తిరుపతి తెలిపారు. గురువా రం మధ్యాహ్నం 2:00 గంటల ప్రాంతంలో పోలీస్ స్టేషన్ కు నమ్మదగిన వ్యక్తి సమాచారం ఇవ్వగా గంజాయిని సిరికొండ నుండి ఇచ్చోడవైపు మోటార్ సైకిల్ పై రవాణా చేస్తున్నారని సమాచారం రాగా వెంటనే ఈ పై విషయం పై అధికారులకు తెలిపి సిబ్బందితో కలిసి జాతీ య రహదారి 44 పై దుబార్ పేట్ గ్రామ సమీపంలోని రోడ్డు పై వాహనాలు తనిఖీ చేస్తుండగా TS01EL 7490 పై అనుమానాస్పద రీతిలో ఒక సం చితో ఒక వ్యక్తి వచ్చినాడని, ఆ వ్యక్తి పోలీస్ పార్టీని చూసి తప్పించుకోడానికి ప్రయత్నించగా అతన్ని పట్టుకొని విచారిం చామని, రెడ్డి వాడు మాధవ, నివాసం: సోంపల్లి, మండలం: సిరికొండ, అని తెలిపినాడని, ఆయన వద్ద ఉన్న సంచిని పరిశీలించి చూడగా అందులో గంజాయి ఉందని, ఆ గంజా యి నాలుగు కిలోలు ఉంటుం దని, ఈ గంజాయి విలువ లక్ష రూపాయలు ఉంటుందని అ న్నారు. వెంటనే గంజాయిని, మోటార్ సైకిల్ ని స్వాధీన పరుచుకోని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలి పారు. ప్రభుత్వ నిషేధిత గం జాయి రవాణా చేసినా, లేదా సాగుచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## నేడు ఆదిలాబాద్ కు ఏకసభ్య కమిషన్ ప్రతినిధి శమీమ్ అక్తర్ రాక

### ఎస్సీ వర్గీకరణ పై కలెక్టరేట్ లో బహిరంగ విచారణ

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 2, (ప్రజా జ్యోతి )**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి న ఏకసభ్య కమీషన్ ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డా,,షమీ మ్ అక్తర్ ఈ నెల 3 న (నేడు) ఆదిలాబాద్ కు రానున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపా రు. ఈ సందర్భం గా షెడ్యూల్ కులముల ఉప వర్గీకరణ పై కలెక్టరేట్ సమావేశ మందిరం లో బహిరంగ విచారణ నిర్వ హించడం జరుగుతుందనీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యా హ్నం 2.00 గంటల వరకు జరుగనున్న బహిరంగ విచారణలో ఉమ్మడి జిల్లా ఎస్సీ కులాల సంఘాల నాయకులు, ప్రజలు తమ అభిప్రాయాలను, వినతు లను సమర్పించవచ్చునని తెలిపారు.

## నాగోబా జాతర ను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి







(మొదటి పేజీ తరువాయి…)

వసతులు కల్పించాలని, సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మొదటి సమావేశం నిర్వహిస్తున్నామని, తర్వాత కో ఆర్డినేషన్ మీటింగ్ 21 న నిర్వహించడం జరుగుతుందనీ, ఆ లోగా ఆయా శాఖల సంబంధిత అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలనీ అన్నారు.కమిటీ స భ్యుల సూచన మేరకు రోడ్లు, త్రాగునీరు సౌకర్యం , టాయిలె ట్స్, అత్యవసర వసతులు ఏ మి ఉన్నా వాటిని చేయడం జ రుగుతుందనీ, పోలీస్ బందోబ స్తు , తదితర యాక్షన్ ప్లాన్ త యారు చేసి పకడ్బందీగా అమ లు చేయాలని ఆదేశించారు. ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన నాగోబా జాతరకు గిరిజనుల కు అసౌకర్యం కలగకుండా చ ర్యలు తీసుకోవడం జరుగు తుందని, తెలంగాణ లోనేకాకుండా పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్ లోని పలు ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి వస్తుండ టం తో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ట్రాఫిక్ అం తరాయం కలగకుండా, భారికెడ్స్,గట్టి బందబస్తు, తదితర ఏర్పాట్లు చేయడం జరుతుం దన్నారు. హైమాస్ట్ దీపాలతో ఆలయం, పరిసరాలలో ఏర్పా టు చేయాలని తెలిపారు. ఐటీ డీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త మాట్లాడుతూ నేటి నుండి నాగోబా జాతర పూజలు ప్రా రంభమవుతాయని, అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ముత్నూర్, హార్కాపూర్, తది తర రహదారులను సరి చేయా లనీ, గత ఏడాది లాగే ఈ జా తరను విజయవంతం చేయా లని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారు లు, తదితరులు ఉన్నారు.

(మొదటి పేజీ తరువాయి…)

నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ….ఆపరేషన్ స్మైల్ –XI లో పాలుపంచుకొంటున్న ప్రతి ఒక్క అధికారి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేయాలనీ కోరారు.ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని, దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని అన్నారు. కానీ క్షణికావేషంలో పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని, ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పి పోయిన పిల్లలను వెతికి 'దర్పణ్ ' అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి, తిరిగి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని

## ఆపరేషన్ స్మైల్ - XI ను..

# విజయవంతం చేద్దాం

తీర్చాలని అన్నారు. బిక్షాటన చేస్తున్న వారి గురించి, బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ కు చెందిన 1098,112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ప్రతీ పోలీస్ డివిజన్ స్థాయిలో ఒక సబ్–ఇన్స్పెక్టర్ తో పాటుగా ఒక మహిళా పోలీస్ అధికారి, నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో నెల రోజుల పాటు ఇదే పనిపై ఇటుక బట్టీ లు, వివిధ రకాల పరిశ్రమలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లు, క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని అన్నారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాల కు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు ఎ.సి.పి. మల్లారెడ్డి, ఇన్స్పెక్టర్– రమేష్ బాబు, ఎస్.ఐ– రాజేష్, శైలజ, లచ్చన్న, శరణ్య, సి.డబ్లు.సి ఛైర్మెన్–శ్రీధర్, డీ.ఎం & హెచ్.ఓ– అన్నప్రసన్న కుమారి, లేబర్ ఆఫీసర్– హేమలత & సత్యనారాయణ,డి.సి.పి.ఓ కమలాకర్ & ఆనంద్, పి.ఓ జితేందర్, డి.ఇ.ఓ సెక్టర్ ఆఫీసర్ –సత్యనారాయణమూర్తి & అజీముద్దీన్ దబీర్, సంజీవయ్య, లీగల్ ప్రొబేషనరీ ఆఫీసర్ –రజీత, చైల్డ్ లైన్– ఉమాదేవి, రమాదేవి & ప్రవీణ్ కుమార్, సి.డబ్లు.సి మెంబర్ – శ్యామ్ సుందర్, సుమలత మరియు సబ్ డివిజనల్ ఇన్చార్జి మరియు టీం సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాల మహానాడు నాయకులు

**బెల్లంపల్లి, జనవరి 02(ప్రజాజ్యోతి )**

దళిత బహుజనల ప్రియమైన నాయకుడు మన బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర కార్మిక మాజీ మంత్రివర్యులు శ్రీ గడ్డం వినోద్ వెంకటస్వామి కి మాల మహానాడు తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే వినోద్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఈ నూతన సంవత్సరంలో త్వరలో జరగబోయే రాష్ట్ర క్యాబినెట్ లో మన నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం వినోద్ వెంకటస్వామి కి తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పదవి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం, ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి దళితరత్న కాసర్ల యాదగిరి భీమిని మండల మాల సంఘం అధ్యక్షుడు మేక తిరుపతి నంబాల మాజీ సర్పంచ్ వెంకటి తదితరుల మాల నాయకులు పాల్గొన్నారు.



## రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

### మారు మూల పిట్ట బొంగురం లో మెగా రక్తదాన శిబిరం

### ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా.





**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 2, (ప్రజా జ్యోతి )**

నిండు ప్రాణాలను కాపాడేందు కు దుకు ప్రతి ఒక్కరూ రక్తదా నంలో పాల్గొని రక్తదానం చే యాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు.అదిలా బాద్ జిల్లా ఇంద్రవెల్లి మండ లం పిట్ట బొంగరం గ్రామంలో నవజ్యోతి యూత్ ఆధ్వర్యం లో నిర్వహించిన మెగా రక్తదా న శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా, ఐటీ డీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా లు ప్రారంభించారు. మె గా రక్తదాన శిబిరం కు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్ట ర్, ఐటిడిఎ పిఓ లను గ్రామస్తు లు మేళతాళాలతో సాంప్రదా య పద్ధతిలో ఘనంగా స్వాగ తం పలికారు.ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని రిబ్బ న్ కట్ చేసి ప్రారంభించి మాట్లా డుతూ దాదాపుగా 150 మంది స్వచ్ఛందంగా శిబిరానికి వచ్చి రక్తదానం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.నవ జ్యోతి సేవా ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో పిట్ట బొంగరం లో ఏ ర్పాటు చేసిన రక్తదాన శిబిరా నికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజలను చేసి రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.మనిషి శ రీరంలో ఐదు లీటర్ల రక్తం ఉంటుందని అందులో 330ఎం ఎల్ ల రక్తం మాత్రమే తీసుకో వడం జరుగుతుందని, రక్తదానం చేసేందుకు ఎలాంటి అపో హలను నమ్మవద్దని ఆన్నారు. రక్తదానం చేయడం వల్ల ము గ్గురు ప్రాణాలను కాపాడిన వా రమవుతామని, ముఖ్యంగా ఎ నీమియా, తలసేమియా తో పాటు గర్భిణీలు ప్రసూతి సమ యంలో ప్రమాదాల సమయా ల్లో, కొంతమంది రోగుల శస్త్ర చికిత్సలకు రక్తం అవసరమ వుతుందని తెలిపారు. మూఢ నమ్మకాలను పక్కన పెట్టి రక్త దానం చేసేందుకు గిరిజనులు ముందుకు రావాలని, ప్రతి గ్రా మాల్లో నీ యువత వైద్య ఆరో గ్య సిబ్బంది డ్వాక్రా మహిళలు రక్తదానం పై అవగాహన కల్పిం చాలని పేర్కొన్నారు. పౌష్టికార లోపాన్ని దృష్టిలో ఉంచుకోవాలని, ఈ గ్రామంలో రక్తదాన శి బిరం ఏర్పాటు చేయడం, అం దుకు స్వచ్ఛందంగా శిబిరానికి వచ్చి రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఐటీడీఏ పీవో కుష్బూ గుప్త మాట్లాడుతూ రక్తహీనత ఎక్కువగా ఉందని ఎవరు బా ధపడనవసరం లేదని ప్రభు త్వం అంగన్వాడి కేంద్రాలలో అన్ని రకాల పౌష్టికాహారం సర ఫరా చేయడం జరుగుతుంద ని, అంతే కాకుండా ప్రతి ఒక్క రూ పల్లిబట్టిలు తినాలని, రక్త హీనత పై వైద్య ఆరోగ్య శాఖ ద్వార అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్క రు ముందుకు రావాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, అదనపు ఎస్పీ కాజల్, సభ అధ్యక్షులు వెట్టి రాజేశ్వర్ పటేల్, మాజీ ఐటిడిఏ చైర్మెన్ సిడాం భీంరావ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డిఎం అండ్ హెచ్ ఓ నరెందర్ రాథోడ్, అద నపు డిఎం అండ్ హెచ్ ఓ మ నోహర్, డిఎంఓ మెట్టపల్లి శ్రీధ ర్, తహసీల్దార్ ప్రవీణ్ కుమా ర్, ఎంపిడిఓ భాస్కర్, తదిత రులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో జిల్లాను ముందంజలో నిలుపుదాం.

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ అర్బన్ జనవరి 02 ( ప్రజాజ్యోతి )**



నూతన సంవత్సరంలో నిర్మల్ జిల్లా మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. గురువారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో జిల్లా అధికారులు, పలు కార్యాలయాల సిబ్బంది కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలిసి పూలమొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులు, కార్యాలయాల సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు నూతన సంవత్సరం లో కొత్త ఉత్సాహంతో ముందుకెళ్లాలని తెలిపారు. అధికారులు, సిబ్బందికి కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని, అనుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని, పంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాను మరి సుసంపన్నం చేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

కలెక్టర్ ను కలిసేందుకు వచ్చిన వారందరు నోట్ బుక్కులు తీసుకురాగా, కలెక్టర్ వాటిని వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు తోడ్పాటును అందించిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

# కొమురం భీం కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలి

### ఆదిలాబాద్ లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా






**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 2, (ప్రజా జ్యోతి )**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న కొమరం భీమ్ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించా లని కాలనీ ఆదివాసి గిరిజను లు డిమాండ్ చేశారు.ఆదివాసి హక్కుల పోరాట సమితి (తు డుందెబ్బ ) మావల మండల క మిటీ, కొమరం భీమ్ కాలనీ నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసులకు గృహ జ్యోతి పథకం ద్వారా వెంటనే కరెంటు సౌకర్యం క ల్పించి నీళ్లు, విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం కుమురంభీం కాల నీ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఆదివాసీల చెడి పోయిన బల్బులు పట్టుకొని నిరసన వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ చేపట్టి ఆదివాసీలందరూ కలెక్టర్ కార్యాలయం ముందర కొంత సేపు బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం అదిలా బాద్ జాయింట్ కలెక్టర్ కి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రా ష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్, వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కా ర్యదర్శి మాట్లాడుతూ ఈ స మాజంలో ఆదివాసిలుగా తాము పుట్టడం నేరమా అని ప్ర శ్నించారు. అదిలాబాద్ జిల్లా కేంద్రం చుట్టూ కరెంటు ఉంది కానీ ఆదివాసులకు కరెంటు లేదు,రాదు తాము ఏం నేరం చేశామని,మాకు ఎందుకు ఈ శిక్ష వేస్తున్నారని, ఈ సమాజం లో తాము మనుషులం కాదా అని, కొమరం భీం కాలనీలో ని వాసముంటున్న ఆదివాసులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి ఆలోచించి తక్షణం గా కరెంట్ సౌకర్యం కల్పించా లని, అక్కడ మౌలిక సదుపా యాలైన తాగునీరు, రోడ్డు, విద్యా, వైద్యం, మొదలగు స మస్యలు పరిష్కరించాలని అన్నారు. కాలుని సమస్యల కోసం పలుమార్లు కలెక్టర్ కా ర్యాలయానికి వెళ్లి నమస్కరిం చినా, దండం పెట్టినా కనిక రిం చకపోవడం బాధేస్తుందని అ న్నారు. ఇప్పటికైనా తమని మ నుషులుగా గుర్తించి తమకు కరెంటు సౌకర్యం కల్పించాలని కోరారు. గత 11 సంవత్సరాల నుంచి చీకటిలో విషసర్పాల తో తీర్లతో పోరాడుతూ చీకటి వేస్తేనే భయంతో బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నామని, మా పిల్లల చదువుల కోసం మా భ విష్యత్తు కోసం ఇప్పుడిప్పుడే అడవిని ఇడిస బెట్టి పట్టణాలకు బతకడానికి వచ్చి పిల్లల భ విష్యత్తు చదువుకోవడానికి వ చ్చి రూము కిరాయి కట్టుకోక పొట్ట చేతను పట్టుకొని చీకటి లో ఎలాంటి సౌకర్యము లేకపో యినా ప్రభుత్వ భూమి అయి న కొమరం భీం కాలనీలో నివ శి స్తున్నామని, తమ పై దయ తలించి ఇప్పటికైనా కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలకు హృదయ పూర్వకంగా వేడు కుంటున్నా మన్నారు. మా భవిష్యత్తు కో సం మా పిల్లల భవిష్యత్తు కో సం అదిలాబాద్ కలెక్టర్ వెంట నే స్పందించి మాకు గృహ జ్యోతి పథకం కింద కరెంట్ సౌక ర్యం కల్పించాలని కోరారు. ఇప్పటికైనా తమ సమస్యలు ప రిష్కరించని ఎడల తమ ఓపిక నశించి రాజ్యాంగబద్ధంగా ప్ర జాస్వామ్యబద్ధంగా న్యాయం గా మా ఉద్యమాలను తీవ్ర త రం చేస్తామని,తమకు న్యా యం జరిగేంత వరకు పోరాడు తామని, త్వరలో తమ సమ స్య పరిష్కరించకపోతే ప్రజా భ వన్ హైదరాబాద్ కు వేల మం ది ఆదివాసుల తో వెళ్లి నిరసన తెలుపుతామని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ఆదిలాబా ద్ జిల్లా కలెక్టర్ మానవత్వం తోని ఆలోచించి అమాయక మైన ఆదివాసులకు గృహ జ్యో తి పథకం ద్వారా కొమురం భీం కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసీలందరికీ కరెంటు సౌ కర్యంతో పాటు విద్యా,వైద్యం, రోడ్డు, నీటి సౌకర్యాలు కల్పిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోడం గణేశ్ తు డుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్, వేట్టి మనోజ్ తుడుందేబ్బ జీల్లా ప్రదాన కార్యదర్శి, గోడం రేణుక మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు, సలాం వరుణ్ విద్యార్థి సంఘం జిల్లా ఉపధ్య క్షులు, ఉయిక ఇంద్ర మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు, సో యం లలితా బాయి మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురా లు, ఆత్రం గణపతి డివిజన్ ఉపాధ్యక్షులు, ఆత్రం భుజంగ రావు రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు, మేశ్రం తులసిరాం రైతు సంఘం డివిజన్ ఉపాధ్య క్షులు, వేద్మ ముకుంద్ రావు మావల మండల అధ్యక్షుడు, మేశ్రం కేశవ్ అదిలాబాదు రూరల్ మండల అధ్యక్షులు, తోడ సాం ప్రకాష్, కుంర గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# కిన్వట్ మాజీ ఎమ్మెల్యే అంతి మ యాత్ర లో పాల్గొన్న ఆది లాబాద్ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 2, (ప్రజా జ్యోతి )**



మహారాష్ట్ర లోని కిన్వట్ ని యోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ప్రదీప్ నాయక్ అకాల మరణం తీరని లోటని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం మాజీ ఎమ్మె ల్యే ప్రదీప్ నాయక్ అంత్యక్రి యలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆయన భౌతిక కా యానికి పూలమాలలు వేసి ని వాళులర్పించారు. ప్రదీప్ నా యక్ ఎమ్మెల్యేగా కిన్వట్ ని యోజకవర్గానికి ఎన్నో సేవలందించారని, ఆయనతో ఉన్న అనుబంధాన్ని పాయల్ శంకర్ గుర్తు చేసుకున్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం..

**నిర్మల్ అర్బన్ జనవరి 02 ( ప్రజాజ్యోతి )**



హైదరాబాద్ యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ దివ్యాంగ యువతి యువకులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, స్వయం ఉపాధి కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7013627736 లేదా నిర్మల్ సంఘ భవనంలో సంప్రదించాలన్నారు.

# పి ఆర్ టి యు క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**బోథ్, జనవరి 2 (ప్రజా జ్యోతి )**

బోథ్ మండల పిఆర్టియు సంఘం నాయకులు గురువారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పి ఆర్ టి యు నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ బోథ్ అధ్యక్షులు ఆర్ టి వి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సంగు స్వామి, రాష్ట్ర అసోసియేట్, రాజు చోపడే, జిల్లా అసోసియేట్, బి గంగయ్య, ముంతాజ్ ఖాన్, రజిత, హరీష్ కుమార్, షర్ఫుద్దీన్, డి వెంకన్న, ఎస్ ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



**నిర్మల్ అర్బన్ జనవరి 02 ( ప్రజాజ్యోతి )**

నిర్మల్ ఉత్సవాలకు పటిష్ట ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఈనెల 5, 6, 7 తేదీలలో నిర్వహించనున్న నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ ఉత్సవాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. స్టేజి, స్టాల్స్, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. స్టాళ్లు, స్టేజి ఏర్పాటు చేయబోయే ప్రదేశాలను పరిశీలించారు. వాహనాల పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్డిఓ రత్నకళ్యాణి, డీఆర్డిఓ విజయలక్ష్మి , డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల మహా ర్యాలీ

## అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి

### ఖానాపూర్ నియోజకవర్గ శాస నసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 2, (ప్రజా జ్యోతి )**

అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమ స్యల పరిష్కారానికి కృషి చే యాలని ఖానాపూర్ నియోజక వర్గ శాసనసభ్యులు వెడ్మ బొ జ్జు పటేల్ పేర్కొన్నారు. గురు వారం ఉట్నూరు మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాల యంలో ఖానాపూర్ నియోజక వర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవో అధికారులతో స మావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా 2023 సంవత్స రం నుండి నేటి వరకు జరిగిన అభివృద్ధి పనులతో పాటు నేటికీ జరుగుతున్న పనులపై ఆరా తిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అధికారులు ఎల్లవేళలా ప్రజా క్షేత్రంలో ఉంటూ బాధ్యతయుతంగా తమ కర్తవ్యాలను నిర్వర్తిం చాలన్నారు. అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత ప్రమా ణాలు పాటించాలన్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండా లని సూచించారు.ఏ సమస్య లున్న తన దృష్టికి తీసుకురావాలన్నారు.అనంతరం ఎంపీ డీఓలు ఎమ్మెల్యేను కానుక అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలా ల ఎంపీడీఓలు రమాకాంత్, భాస్కర్, శ శికళ, రాంప్రసాద్, అరుణ, తదితరులు పాల్గొ న్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ నిధుల సాధనకై జనవరి 8న చలో హైదరాబాద్




**వాంకిడి, జనవరి 02( ప్రజా జ్యోతి )**

కొమురం భీం ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థు లకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు నిధులు వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లోబడే లహుకుమార్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేలాది మంది విద్యార్థులతో సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. శుక్రవారం ఇందిరాపార్కులో బీసీ విద్యార్థి సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 8న జరిగే బీసీల సమర శంఖారావం వాల్ పోస్టర్లను విద్యార్థిని విద్యార్థులతో కలిసి గురువారం రోజున వాంకిడి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా లాహుకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ తదితర వృత్తి విద్యాకోర్సులు చదువుతున్న 12 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయిం బర్స్మెంట్, స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడంతో ఏటా వార్షిక పరీక్షలు రాయలేకపోతున్నారని, కోర్సు పూర్తి అయిన తర్వాత ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేకపోతు న్నారని అన్నారు . కార్యక్రమంలో లోబడే ఉమేష్. వినోద్. మ హేష్.మ హేందర్. తిరుపతి.స్వాతి.స్వప్న. రోజా.ప్రమీల. పాయల్. హర్షిత.నవ్య .మాయ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పిన జర్నలిస్టులు

**వాంకిడి జనవరి 03 ప్రజా జ్యోతి**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కే విశ్వప్రసాద్ రావు కు గురువారం వారి నివాసం వద్ద ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జర్నలిస్టులు ఆర్ తిరుపతి జాడి శ్రీనివాస్ లు మర్యాద పూర్వకంగా కలిసి బొక్కే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు మాట్లాడుతూ జిల్లా ప్రజల అదుబాటు ఉంటూ ప్రజల పక్షాన ఉంటూ ప్రభుత్వనికి ప్రజలకు వారధి ఉండాలని వారు సూచించారు





## సీఎం, మంత్రుల చిత్రాలతో మాస్కులు ధరించి వినూత్న నిరసన

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 2, (ప్రజా జ్యోతి )**

తమ సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు రోజుకో రకంగా వినూత్న రీతి లో ఆందోళన కొనసాగిస్తూనే ఉన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో మహా శాంతి ర్యాలీ ని ర్వహించారు. సీఎం, మంత్రు ల చిత్రాలతో కూడిన మాస్కు లను ముఖంపై ధరించి కలెక్ట రేట్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.మాస్కులతో వినూత్న నిరసన తెలిపి నినాదాలతో హోరెత్తించారు. ఈ సంద ర్భంగా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్, మాట్లాడుతూ స్వయంగా ముఖ్య మంత్రి, విద్యాశాఖ మంత్రి గా వుండి ఇంత నిర్లక్ష్యం గా ప్రభు త్వం వ్యవ హారించడం చాలా బాధాకరం అన్నారు.జిల్లా అ ధ్యక్షురాలు ప్రియాంక మాట్లా డుతూ ప్రభుత్వం రెండు మార్లు చర్చలకు పిలిచి సమ్మెను ని ర్వీర్యం చేసే ప్రయత్నం చేసిం దని ఆరోపించారు. 24 రోజు లకు సమ్మె చేస్తున్న ప్రభుత్వం కనికరించడం లేదన్నారు. ప్ర భుత్వం తమ న్యాయమైన డిమాండ్లను అంగీకరిస్తేనే స మ్మెను విరమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సం ఘం నేతలు, జిల్లా ప్రధాన కా ర్యదర్శి ధరమ్ సింగ్, శ్రీకాంత్, మమత, దీప్తి, అర్చన, ప్రశాంత్ రెడ్డి పార్థసారథి, కేశవ్, దేవద ర్శన్, సందీప్ రెడ్డి, పోచన్న, భగత్, స్వప్న రాకేష్లు, వెంకటి, భోజన్న పాల్గొన్నారు.

## ఆదినారాయణ పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

### నిందితులపై హత్యాయత్నం కేసు పెట్టాలి

### బిజెపి నేత కొయ్యల ఏమాజి డిమాండ్

**బెల్లంపల్లి, జనవరి 02(ప్రజాజ్యోతి )**

ఆరిజిన్ డయిరి ఎం.డి ఆదినారాయణ పై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వారిని వెంటనే అరెస్టు చేయాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండు చేశారు. దాడిలో గాయపడి మంచిర్యాల జిల్లా కేంద్రం లోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆదినారాయణను పరామర్శించారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ ఆది నారాయణను ప్రజలందరి సమక్షంలో బట్టల విప్పేసి నగ్నంగా చేసి విచక్షణారహితంగా దాడి చేసి మారణాయుధాలతో హత్యాయత్నం చేశారని అన్నారు. ఆయనకు తీవ్రంగా గాయలైనా పోలీసులు నామమాత్రపు కేసులు నమోదు చేశారు అని అన్నారు. వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి జైలుకు పంపాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పెంచి పోషించిన షీటర్లు, భూకబ్జాదారులను ప్రస్తుత ఎంఎల్ఏ గడ్డం వినోద్ కాపాడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లో చేరి కబ్జాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వారిని కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలు బహిష్కరించాలని డిమాండు చేశారు. లేకుంటే ఎంఎల్ఏ వినోద్ ను కూడా హైదరాబాద్ కే పరిమితం చేస్తారని హెచ్చరించారు. పోలీసులు అలాంటి వారిని కాపాడుతున్నారని విమర్శించారు. పట్టణంలోని భూములన్నీ కబ్జా చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించి అరెస్టు చేయాలనీ డిమాండు చేశారు.



## రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**బెల్లంపల్లి, నవంబర్ 02(ప్రజాజ్యోతి )**

నెన్నల మండలం మారుమూల ప్రాంతమైన కోణంపేట గ్రామంలో రెడ్ క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో సుమారు 100 మందికి పైగ బ్లాంకెట్స్ టార్పాలిన్స్ చీరలు స్టీల్ వంట పాత్రలు బెడ్ షీట్స్ లుంగీలు టవల్స్ పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెన్నెల ఎస్.ఐ ప్రసాద్ , నెన్నల ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, రెడ్ క్రాస్ సోసైటీ జిల్లా చైర్మన్ భాస్కర్ రెడ్డి హాజరై పంపిణి చేశారు అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సికెల్ సెల్ వ్యాధి గ్రాస్థులకు గర్భిణీ స్త్రీలకు అత్యవసర పరిస్థితి లో రెడ్ క్రాస్ సోసైటీ ద్వారా రక్త దానం చేస్తూ వృద్ధాశ్రమం అనాదాశ్రమం ఏర్పాటు చేసి సేవలు అందిస్తుంది అని అన్నారు ఎస్.ఐ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీన ప్రాంతాల్లో సేవలు అందించడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రంలో సోసైటీ సెక్రెటరీ మ హేందర్ ఇండియన్ రేడ్ క్రాస్ సోసైటీ మంచిర్యాల జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు అభినవ సంతోష్ కుమార్ , సురభి శరత్ కుమార్ లు గ్రామ పెద్దలు లక్ష్మి నారాయణ మాజీ జెడ్.పి.టి.సి సభ్యులు భారతి శంకర్, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి శ్రీనివాస్ గ్రామస్థులు బాపురెడ్డి మండన్న తోడే బాపు అంజయ్య శంకర్ భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొండ గుర్ల వేద ప్రకాష్



**బెల్లంపల్లి, జనవరి 02(ప్రజాజ్యోతి )**

బెల్లంపల్లి నియోజకవర్గ లో నూతన సంవత్సర సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపి చిరు కానుకను అందించిన కొండ గుర్ల అన్నయ్య ఫౌండర్ మరియు కాంగ్రెస్ నాయకుడు కొండ గుర్ల వేద ప్రకాష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని మరియు బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధి పదం లో ముందువుందని అన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సహకార సంఘాలు రైతుల పరపతిని పెంచి ఆర్థికంగా పరిపుష్టం కావాలి

**– మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



*నస్పూర్, జనవరి 2 (ప్రజాజ్యోతి ):* సహకార సంఘాలు రైతుల పరపతిని పెంచి ఆర్థికంగా పరిపుష్టం కావాలని, రైతులకు విశిష్టమైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రాథమిక వ్యవసాయ సహాయక సంఘాల పునర్విభజన అంశంపై జిల్లా సహకార అధికారి బి. సంజీవరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు శంకర్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఎ.జి.ఎం. రామకృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి సహకార సంఘాల ప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారులు, బ్యాంక్ మేనేజర్లు, సూపర్ వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదనలు సమర్పించే సమయంలో సహకార సంఘాల ఆర్థిక పరిపుష్టిత, వ్యాపార లావాదేవీలు, సంఘ సిబ్బంది వివరాలు, భౌగోలిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఉపయోగపడే విధంగా పునర్విభజన జరగాలని తెలిపారు. గ్రామీణ రైతుల అవసరాల tv ప్రాతిపదికన నూతనంగా ఏర్పాడిన రెవెన్యూ మండలాల ప్రాతిపదికన రైతు సహకార సంఘాల పునర్విభజన చేయాలని తెలిపారు. సహకార సంఘాల పునర్విభజన రైతులకు ప్రయోజనకరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఉద్యోగి కంపెనీ భవిష్యత్ కు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి

**పని గంటలను మెరుగుపరచుకోవాలి**

**సింగరేణి ఉద్యోగులకు సీఎండీ ఎన్. బలరామ్ పిలుపు**




*రామకృష్ణాపూర్, జనవరి 2 (ప్రజాజ్యోతి ):* సింగరేణిలో పనిచేస్తున్న ప్రతీ ఒక్క ఉద్యోగికి సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు లభిస్తున్నాయని మనల్ని ఉన్నత స్థాయిలో నిలబెడుతున్న సంస్థ భవిష్యతే ప్రతీ ఒక్కరికీ ప్రథమ ప్రాధాన్యం కావాలని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరూ తమకు కేటాయించిన 8 గంటల పాటు అంకితభావంతో పనిచేయాలన్నారు. నూతన సంవత్సరం నేపథ్యంలో గురువారం సింగరేణి భవన్ లో ఉద్యోగులందరినీ ఉద్దేశించి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ప్రతీ ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఉద్యోగుల పనితీరుపై పూర్తిస్థాయిలో మదింపు ఉంటుందని, పనిచేసే వారికి తగిన గుర్తింపు, నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయన్నారు. రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించాలని, ప్రతీ ఒక్కరూ వారికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం కో ఆర్డినేషన్ ఎస్డి.ఎం.సుభానీ, జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, జీఎం సోలార్ సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ ప్రగతికి కృషి చేయాలి - జి.దేవేందర్



*మందమర్రి, జనవరి 02 ( ప్రజాజ్యోతి ):* మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియ జనరల్ మేనేజర్ జి.దేవేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.ఎం కార్యాలయ ఉన్నత అధికారులకు సిబ్బందికి ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో కొత్త ఉత్సాహంతో ఇంకా ఎక్కువ కృషిచేసి సంస్థ ప్రగతికి అందరూ దోహద పడాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జి.ఎం కార్యాలయ ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ పత్రాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో జి.ఎం సేఫ్టీ రఘు కుమార్, ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సీ మందమర్రి ఏరియ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారయణ, సి.ఎం.ఓ ఏ.ఐ అధ్యక్షులు రవి, ఏరియాస్ సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, డీ.జీ.ఎం ఇ & ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీ.జీ.ఎం ఐ.డి రాజన్న, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఏరియా సర్వే ఆఫీసర్ బందోపాధ్యాయ, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదిర్, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్, పర్చేస్ అదికారి బాబు, సెక్యూరిటీ ఆఫీసర్ రవి, డివైపిఎం ఆసిఫ్, జి.ఎం కార్యాలయ ఉన్నత స్థాయి అధికారులు, జి.ఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలలో 95 కోట్ల రూ. 24 లక్షల జమ

**– మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



*నస్పూర్, జనవరి 2 (ప్రజాజ్యోతి ):* ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 95 కోట్ల 24 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 826 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 817 కొనుగోలు కేంద్రాల ద్వారా 77 వేల 507 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో ( 26 వేల 111 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 8 వేల 169 మంది రైతుల ఖాతాలలో 95 కోట్ల 24 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 26 రైస్ మిల్లులకు సి.ఎం. ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 168 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందని తెలిపారు.

# వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

**– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



*నస్పూర్, జనవరి 2 (ప్రజాజ్యోతి ):* వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా రవాణా అధికారి సంతోష్‌కుమార్ తో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఇతర వాహనాల చోధకులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పాటించాలని, కూడళ్ళ వద్ద సిగ్నల్స్ ను తప్పనిసరిగా అనుసరించాలని, నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్టేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, (డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని, వేగ నిరోధకాలతో పాటు వాహనదారులు అర్థమయ్యే విధంగా ప్రమాద ప్రాంతాలు, మూలమలుపు ఇతర అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా రవాణా శాఖ నుండి సేవలను మరింత వేగంగా అందించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రతా నియమ, నిబంధనలను వివరిస్తూ ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేరుగు ఆనంతయ్య 28 వ వర్ధంతి సందర్భంగా అల్పాహారం పంపిణీ



*బెల్లంపల్లి, జనవరి 02(ప్రజాజ్యోతి )* జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ దాత కన్నాల బస్తి వాస్తవ్యులు కీ.శే. మేరుగు ఆనంతయ్య 28 వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కుమారుడు మేరుగు దేవయ్య, మనుమలు లక్ష్మీనారాయణ, లవన్ కుమార్, రాజ్ కుమార్, సతీష్ కుమార్, ఎం.దేవయ్య ఫ్యాన్సీ క్లాత్ మార్చంట్, బెల్లంపల్లి గార్లు రోజు వారి కూలీలు, బాటసారుల కొరకు అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మేరుగు దేవయ్య, లక్ష్మీనారాయణ, మరియు జనహిత సేవా సమితి కార్యవర్గ సభ్యులు పంతంగి సంతోష్, డోలి సుకుమార్, నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## MPPS కౌటాలను సందర్శించిన మండల విద్యాధికారులు





*కౌటాల :జనవరి -2(ప్రజా జ్యోతి )*

ఈరోజు కౌటాల మండల కేంద్రంలోని MPPS కౌటాలను మధ్యాహ్నం meo G. హన్మంతు సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు ch. గణపతి, తరగతి గది బోధనను పరిశీలించారు. Fln- మిడ్ టర్మ్ అస్సెస్ మెంట్ పరీక్ష ప్రశ్న పత్రాలను పరిశీలించారు. బేస్ లైన్ పరీక్షకు మిడ్ టర్మ్ పరీక్షకు విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. విద్యార్థుల అభ్యాస దీపికలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా కార్యచరణను, రూపొందించి బోధనలను చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారాన్ని బోధిస్తే బాగుంటుందని తెలిపారు. మానవతా విలువలు కాపాడాలంటే పిల్లల దశ నుండి నేర్పించే నీతి కథలు సూక్తులు ప్రార్థన సమయంలో చెప్పాలని సూచించారు.. ఈ పాఠశాలలో నిర్వహిస్తున్న గణితమే స్వచ్ఛ పాఠశాల బాలల సంఘాలు లాంటి కార్యక్రమాలు తనను ఆకట్టుకున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు..

## జనవరి 5వ తేదీ వరకు ముగియనున్న వరిధాన్యం కొనుగోళ్ళు కేంద్రాలు..

*కౌటాల :జనవరి -2(ప్రజా జ్యోతి )*

రైతులు తాము పండించిన వరిధాన్యము ను ఈనెల 5 వరకు కొనుగోలు కేంద్రం లోకి తీసుకు రావాలని గురుడు పేట్ వ్యవసాయ సహకార సంఘం సీఈఓ రాజేష్ సూచించారు. ఆయన కౌటాల లోని సహకార సంఘం ఆఫీస్ లో మాట్లాడుతూ ఇప్పటి వరకు సహకార సంఘం అధ్వర్యంలో కౌటాల మండలంలో కౌటాల, కుంబారి, వీరవెల్లి చింతల మానే పల్లీ మండలం లోని రవీంద్ర నగర్, చింతల మానే పల్లి కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి వడ్లను కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. మిగిలిన రైతులు తమ వడ్లను జనవరి 5 వ తేదీ లోపు సెంటర్ల కు తేవాలని కోరారు.

## బైక్ దొంగకు ఏడాది జైలు

*జన్నారం డిసెంబర్ 2( ప్రజా జ్యోతి న్యూస్)*



జన్నారం - పట్టణంలో బైకును దొంగలించిన కేసులో మూటపెల్లి పవన్ కు ఏడాది జైలు శిక్ష విధిస్తూ లక్షెట్టిపేట కోర్టు తీర్పును ఇచ్చిందని ఆయన కథనం ప్రకారం పట్టణంలోని ఒక హోటల్ వద్ద జరిగిన బైకు దొంగతనంపై విచారణ చేయగా నిందితులు వివిధ ప్రాంతాలలో 14 బైకులను దొంగలించినట్టు తేలిందన్నారు. హోటల్ వద్ద పవన్ బైక్ను దొంగలించినట్లు నిర్ధారణ కావడంతో అతనికి కోర్టు ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించిందని ఎస్ఐ వివరించారు.

# తుది ఓటరు జాబితా ప్రచురణకు సిద్ధం





### - ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్రమోహన్

*నస్పూర్, జనవరి 2 (ప్రజాజ్యోతి ):*

ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2025లో భాగంగా చేపట్టిన ప్రక్రియ పూర్తి చేసుకొని తుది ఓటరు జాబితా ప్రచురణకు సిద్ధం చేయడం జరిగిందని ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్ర మోహన్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, మంచిర్యాల, బెల్లంపల్లి, ఆసిఫాబాద్, భైంసా రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, లోకేశ్వర్ రావు, కోమల్ రెడ్డి, చెన్నూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.చంద్రకళ లతో కలిసి ఈ.ఆర్ .ఓ.లు, ఎ.ఈ.ఆర్ .ఓ.లతో తుది ఓటరు జాబితా ప్రచురణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ 01-01-2025 నాటికి 18 సం॥ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు జాబితాలో రెండు / మూడు ఎపిక్ కార్డులు కలిగిన, చిరునామా మారిన, మరణించిన వారి వివరాలు మార్పులు, సవరణలు, తొలగింపులపై భారత ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఒకే కుటుంబానికి సంబంధించి కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ ఏజెంట్ల సమన్వయంతో తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఓటు నమోదు చేసుకునేందుకు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకుంటుందని, ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, ముసాయిదా జాబితా ప్రచురణ, ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం దశలు పూర్తి చేసుకొని తుది జాబితా ప్రచురణకై అనుమతి కొరకు ఎన్నికల సంఘంకు పంపించడం జరిగిందని, అనుమతి పొందిన అనంతరం ఈ నెల 6వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమం జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని, ముసాయిదా జాబితాపై వచ్చిన 434 ఫిర్యాదులు / అభ్యంతరాలను స్వీకరించి 427 పరిష్కరించడం జరిగిందని, 7 పున:పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1000 మంది పురుషులకు గాను 1 వేయి 28 మహిళలు ఉన్నారని, 688 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. 8 వేల 967 ఎపిక్ కార్డులకు గాను 8 వేల 74 కార్డులు తయారై పంపిణీ చేయడం జరిగిందని, మిగతా త్వరలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 6వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు తుది ఓటరు జాబితా అందించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలు, తహశిల్దార్, రాజస్వ మండల అధికారి, ఇతర సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టి.జి.ఓ. ద్వారా విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు

### - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

*నస్పూర్, జనవరి 2 (ప్రజాజ్యోతి ):*



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ద్వారా విద్యార్థులకు ఉచిత లాంగ్ నోట్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వనజ రెడ్డి, అత్తి సుధాకర్, ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ తమ అసోసియేషన్ తరఫున విద్యార్థుల ఉపయోగార్థం లాంగ్ నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత లాంగ్ నోట్ పుస్తకాలు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన జాన్సన్ నాయక్!

*జన్నారం డిసెంబర్ 2( ప్రజా జ్యోతి న్యూస్)*



జన్నారం మండలం పొనకల్ పట్టణంలో ఈరోజు ఉదయం బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భుఖ్య జాన్సన్ నాయక్ పలువురిని పరామర్శించారు. మాజీ ఎంపీపీ. మాదాడి సరోజన రవీందర్రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్. శీలం రమేష్, మాజీ పొనకల్ ఎంపిటిసి. గుండవరపు హరిణి మధుసూదన్ రావు లు పలు శస్త్ర చికిత్సలు చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న జాన్సన్ నాయక్ ఈరోజు ఉదయం వారి నివాసాల కు వెళ్లి పరామర్శించి ఆరోగ్యస్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తన వెంట మాజీ జెడ్పీటిసి ఎర్ర చంద్రశేఖర్, జన్నారం మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు ఉన్నారు.

## కనీస మద్దతు ధర రూపాయలు 12000 ఇవ్వాలని వినతి పత్రం

*వాంకిడి, జనవరి 02( ప్రజా జ్యోతి )*



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఎక్కువ శాతం రైతులు వ్యవసాయం మీద ఆధార పడి ఉన్నారు.బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లహు కుమార్ మాట్లాడుతు ఈ సంవత్సరం అధిక వర్షాలు వల్ల సరిగ్గా పత్తి పంట చేతికి రాలేదు రైతులు నష్టపోయారు కావున. ప్రైవేట్ దళారులు ఇష్టం వచ్చినట్టు పత్తి కొనుగోలు చేస్తున్నారు. లైసెన్స్ లేని వారు ఊర్లలో తిరిగి రైతులకు మోసం చేస్తున్నారు అని అన్నారు. ఇష్టం వచ్చినట్లు దళారులు పత్తిని కొంటున్నారు కావున మీరు ప్రత్యేక దృష్టి పెట్టి సీసీఐ ద్వారా పూర్తిస్థాయిలో పత్తి కొనుగోలు చేసి కనీసం మద్దతు ధర 12000 ఇచ్చే విధంగా ఆదేశాలు జారి చేయాలని తామరని మానవి చేయుచున్నాను. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్ నర్ రమేష్ బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరాగడే మారుతి పటేల్, రైతు కార్యదర్శి గడ్డల శంకర్, డాక్టర్ పూదరి నారాయణ మాలి సంఘం, జిల్లా అధ్యక్షులు నాగోసే శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.